ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 24.09.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. శాసనసభ సభ్యత్వ అనర్హతపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్వాగతించారు.

2. దానం పిటిషన్ పై సుప్రీంకోర్టు నిర్ణయం అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల రాజకీయ అవకాశ వాద వైఖరిపై కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు.

3. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

4. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

---------------------------

**DANAM NAGENDAR**

తన శాసనసభ సభ్యత్వ అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్వాగతించారు. చట్టబద్ధమైన ప్రక్రియపై గౌరవంతోనే న్యాయపోరాటం చేసినట్లు తెలిపిన ఆయన, పార్టీ మార్పిడి నిరోధక చట్టం కింద ఉపశమనం కోరే క్రమంలో ఈ తీర్పును ముందే ఊహించానని అన్నారు. అనివార్యమైన ఉపఎన్నికకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన దానం, ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలతో ఉన్న సుదీర్ఘ అనుబంధం ఆధారంగా వారి మద్దతు కోరతానని స్పష్టం చేశారు.

డెస్క్

----------------------------------

**BANDI**

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల రాజకీయ అవకాశవాద వైఖరిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు రామచందర్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ అనర్హత పిటిషన్ కేసుపై మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలను ఖండించిన బండి సంజయ్, ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమని స్పష్టం చేశారు. పోటీ చేసేందుకు ఇరు పార్టీలకు నైతిక హక్కు లేదని పేర్కొంటూ, అనైతిక పార్టీ మార్పిడులకు స్వస్తి చెప్పేలా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

డెస్క్

---------------------------------

**RAMCHANDAR RAO**

అలాగే ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ బిజేపి అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్వాగతించారు. ఈ సందర్భంగా పార్టీ మార్పిడులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును తప్పుపట్టారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలందరూ వెంటనే రాజీనామా చేసి ఉపఎన్నికలను ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు.

డెస్క్

--------------------------

**DISQUALIFICATION**

ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విజయమని బిజేపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉపఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

డెస్క్

---------------------------

**HARISHRAO**

దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ వైఖరిని బయటపెట్టిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. రాజ్యాంగ నైతికతపై తనకున్న నిబద్ధతను తెలియపరిచేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తక్షణమే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ప్రజాతీర్పును ఎదుర్కొనేలా చూడాలని డిమాండ్ చేశారు.

డెస్క్

-----------------------------

**TOURISM HUB**

తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన సమీక్షలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు, ఆస్తుల ద్రవీకరణ, రామప్ప వంటి వారసత్వ సంపద పరిరక్షణ, ఆదాయాన్ని ఇచ్చే పర్యాటక సర్క్యూట్ల ఏర్పాటు, విద్యార్థుల కోసం 'తెలంగాణ దర్శిని' విద్యా కార్యక్రమం ప్రోత్సాహంపై వారు ప్రత్యేకంగా దృష్టి సారించారు.

డెస్క్

-------------------------------------

**DAMODAR**

77 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. క్రమబద్ధమైన ఆడిట్‌లు, లోపాల గుర్తింపు, అవసరమైన దిద్దుబాటు చర్యలపై చర్చించారు. ఆరోగ్య శాఖ అధికారులు తమ ప్రస్తుత భద్రతా ప్రాధాన్యతలను వివరించగా, ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక సీఎస్ నవీన్ మిట్టల్, ఫైర్ సేఫ్టీ డీజీ విక్రమ్ సింగ్ మాన్ సహా పలువురు ముఖ్య శాఖాధిపతులు పాల్గొన్నారు.

డెస్క్

---------------------------

**IMMERSION**

గణేష్ నిమజ్జనం 2026 సందర్భంగా భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ మెట్రో రైల్ సేవలను రేపు అర్ధరాత్రి ఒంటి గంట వరకు పొడిగించారు. ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ప్రజలు మెట్రో రవాణాను ఉపయోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఉదయాన్నే శోభాయాత్ర ప్రారంభమై, నగరవ్యాప్త ట్రాఫిక్ మళ్లింపుల నడుమ రేపు మధ్యాహ్నానానికి నిమజ్జనం పూర్తవచ్చని అధికారులు తెలిపారు.

**డెస్క్**

------------------------------

**హైకోర్టు సెలవు**

గణేశ్ నిమజ్జన శోభాయాత్ర కారణంగా రేపు తెలంగాణ హైకోర్టు సెలవు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని హైకోర్టు, కోర్టులకు ఈ సెలవు వర్తిస్తుంది. దీనికి బదులుగా డిసెంబర్ 5 (శనివారం)ను పనిదినంగా ప్రకటించింది.

**డెస్క్**

--------------------------

**PONNAM**

ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న నూతన సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా అధికారులను ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సుందరీకరణ పనులను స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంలతో కలిసి సమీక్షించారు.

**పీటీసీ - కరీంనగర్**

-----------------------------

**CS**

హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుండి 9 వరకు జరిగే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మి 'లో భాగంగా 'రక్షా ఎక్స్ పో 2026' నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ

ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటించారు. అంతర్జాతీయ పెట్టుబడుల ను ప్రోత్సహించే లక్ష్యంతో జరిగే ఈ కార్యక్రమంలో బి2బి సమావేశాలు, ఎయిర్ షోలు, ప్రత్యక్ష సాంకేతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

**డెస్క్**

---------------------------

**PEDDAPALLY**

ఇంటర్న్‌షిప్ సమయంలో విషప్రయోగానికి గురై మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని హత్యకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. రేగడి మద్దికుంటలోని బాధితురాలి కుటుంబాన్ని స్థానిక అధికారులతో కలిసి పరామర్శించారు. 4 లక్షల 12 వేల 500 రూపాయలు ప్రభుత్వ పరిహారం అందించిన మంత్రి, కుటుంబానికి పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేస్తూ, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ఆదేశించారు.

**పీటీసీ - పెద్దపల్లి**

---------------------------

**SEETHAKKA**

ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిపై వరంగల్ ఐడీసీలో రేపు జరిగే ప్రాంతీయ సమీక్షా సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రక్షిత మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సమీక్షిస్తారు. అక్టోబర్ 2026 నుండి జూన్ 2027 వరకు 'ఎల్ నినో' ప్రభావాన్ని తగ్గించే చర్యలు, మౌలిక వసతుల నిర్మాణం, హ్యామ్ రోడ్లు, తాగునీటి సరఫరా అంశాలపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారిస్తుంది.

**డెస్క్**

------------------------------------------

**వివేక్**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో కోటి 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఎస్సీ బాలుర వసతి గృహానికి మంత్రి వివేక్ వెంకటస్వామి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎస్టీపీపీ సమర్థవంతంగా పనిచేస్తోందని, ఉద్యోగాల కల్పనతో పాటు సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**బైట్ – వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ – మంచిర్యాల**

---------------------------------

**JANAGOAN**

ఎఫ్‌పీఓల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఈరోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగుమతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పీటీసీ - జనగామ**

-----------------------------------

**BHADRADRI**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 360 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఈరోజు లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 4 వేల 611 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం 1,254 మందిని అర్హులుగా గుర్తించి లక్కీ డ్రా తీసినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు.

**పీటీసీ – భద్రాద్రికొత్తగూడెం**

-----------------------------

**SANGAREDDY**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ఐదుగురు కమిషన్ సభ్యులతో కలిసి సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. సంగారెడ్డి కలెక్టరేట్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలకు

సంబంధించిన అంశాలు, రోస్టర్ పాయింట్ల అమలు, ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల బ్యాక్‌లాగ్ ఖాళీలు తదితర అంశాలపై చర్చించారు.

**పీటీసీ – సంగారెడ్డి**

-----------------------------------

**ASIFABAD**

ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి ప్రధాన ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. జిల్లాలో ఈరోజు ఉదయం నుండి కొన్ని మండలాల్లో వర్షం ఆగినప్పటికీ ఏజెన్సీ మండలాలైన కెరమెరి, తిర్యాని, జైనూర్ లలో వర్షం కురిసింది. జైనూర్ లో అత్యధికంగా 114 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**పీటీసీ - ఆసిఫాబాద్**

-------------------------------

**JOB MELA**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. పద్మ ఈ రోజు ఓ ప్రకటనలో తెలిపారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

------------------------------------

**SIRISILLA**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్  ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-------------------------

**NIRMAL**

బాసరలో గోదావరి పుష్కరాల పనులను నిర్మల్ జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా పరిశీలించారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన పూర్తి వసతులు, సరైన

పార్కింగ్, హెలిప్యాడ్‌లు,మౌలిక వసతుల అభివృద్ధి పనులను అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - నిర్మల్**

**-------------------------------**

**SIRPUR MLA**

ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్ల విషయంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం సరైనది కాదని సిరిపూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

**------------------------------------**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 24TH SEP, 2026**
**MSV:PJ (Released at 15.36)**
**PAGE NO: 01**

**PONNAM:** State Transport and BC Welfare Minister Ponnam Prabhakar instructed Karimnagar district officials to make comprehensive arrangements for the inauguration of the new integrated collectorate building by Chief Minister A. Revanth Reddy on the 30th. Reviewing security, traffic control, and beautification efforts with local MLAs, Collector Chitra Mishra, and Police Commissioner Ghouse Alam, he urged a festive atmosphere. PTC/ KMN 6

**PEDDAPALLI :** State Social Welfare Minister Adluri Laxman Kumar promised strict action against those responsible for the murder of an engineering student who was poisoned during her internship. Visiting the victim's family in Regadi Maddikunta along with local officials, he offered condolences and handed over Rs.4,12,500$ in government compensation while assuring complete support and directed police to ensure harsh punishment. PTC/PP 6

**DAMODAR:** Health Minister Damodar Rajanarasimha reviewed fire safety standards across public and private hospitals, discussing regular audits, defect identification, and necessary corrective measures with senior officials. While health department authorities highlighted ongoing safety priorities, the minister instructed immediate action to rectify any existing

vulnerabilities. Key department heads, including Special CS Naveen Mittal and Fire Safety DG Vikram Singh Mann, attended the meeting. Desk 7

**TOURISM HUB:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and Tourism Minister Jupally Krishna Rao directed officials to develop an action plan positioning Telangana as an international tourism hub. During a Praja Bhavan review, they emphasized public-private partnerships, asset monetization, preserving heritage sites like Ramappa, creating revenue-generating circuits, and promoting the 'Telangana Darshini' educational initiative for students. Desk 6

**ESHWAR:** Led by former minister Koppula Eshwar, BRS leaders protested at the Singareni Head Office in Hyderabad, accusing the Congress government of creating power shortages, leaving dues unpaid, and crippling coal production and electricity supply. Desk 4



**BANDI:** Union Minister Bandi Sanjay Kumar slammed Congress and BRS leaders over political defections following a Supreme Court verdict, calling their opportunistic actions shameful. Criticizing media misinterpretation regarding the Khairatabad disqualification case, he asserted that a Khairatabad by-election is now inevitable. Stating that neither party possesses the moral authority to contest, he urged citizens to politically submerge both parties to send a strong message against unethical defection practices. Desk 7

**GMR:** GMR Hyderabad International Airport Limited and Brussels Airport signed an MoU on September 24, 2026, to strengthen air cargo connectivity between Hyderabad and Europe. The partnership aims to enhance trade, expand pharma logistics, share market intelligence, and create sustainable cargo routes. Desk 4

**RAMCHANDER RAO:** Telangana BJP President N. Ramchander Rao welcomed the Supreme Court's verdict upholding MLA Danam Nagender's disqualification as a victory for constitutional morality. Criticizing Chief Minister Revanth Reddy for encouraging defections, he demanded the

immediate resignations of all defected Congress MLAs to face by-elections. Desk 5

**DISQUALIFICATION:** BJP Legislative Party leader Aletty Maheshwar Reddy welcomed the Supreme Court upholding MLA Danam Nagender's disqualification, calling it a constitutional victory. He demanded Chief Minister Revanth Reddy make all defected MLAs resign and face by-elections. Desk 4

**IMMERSION:** In light of Ganesh Visarjan 2026, Hyderabad Metro Rail extended its services until 1:00 AM on September 25 to assist devotees witnessing the immersion processions. Officials urged the public to use metro transport to avoid expected traffic congestion. Meanwhile, preparations for the immersion of the Khairatabad Bada Ganesh are underway, with the procession commencing early in the morning and final immersion scheduled around 1:30 PM amidst citywide traffic diversions. Desk 7



**DANAM NAGENDER:** Former Khairatabad MLA Danam Nagender welcomed the Supreme Court's ruling regarding his legislative disqualification, noting he pursued the legal battle out of respect for due process. Expressing that he had anticipated the verdict while seeking relief under the Anti-Defection Law, he affirmed his readiness for an inevitable by-election and pledged to seek the continued support and blessings of the Khairatabad constituency electorate based on his long-standing ties with them. Desk 7

**CS:** Telangana Chief Secretary Sanjay Jaju announced that Raksha Expo 2026 will be held during the Invest Telangana Global Summit from December 7 to 9 at Bharat Future City, Hyderabad. Aimed at promoting global investments and vendor partnerships, the event will feature B2B meetings, air shows, and live technology demonstrations. Desk 5

**NIRMAL:** Nirmal District Collector Bhavesh Mishra inspected Godavari Pushkaralu works in Basara, directing officials to ensure complete

amenities, proper parking, helipads, and timely infrastructure development to manage the expected influx of devotees effectively. PTC/NRML 4

**HARISH RAO:** Former minister Harish Rao stated that the Supreme Court's verdict upholding Danam Nagender's disqualification exposes Congress's hypocrisy regarding constitutional protection. He demanded that Rahul Gandhi demonstrate his commitment to constitutional ethics by making all defected MLAs resign and face public elections. Desk 5

**SEETHAKKA:** Minister Seethakka will chair a regional review meeting at Warangal IODC on Friday for combined Warangal and Khammam districts. She will assess development initiatives under Panchayat Raj, Rural Development, Rural Water Supply, and Women and Child Welfare. The meeting will focus on mitigating El Niño impacts for October 2026 to June 2027, evaluating infrastructure construction progress, HAM roads, and drinking water supply. Special Chief Secretary Dana Kishore instructed officials to attend with updated reports. Desk 7



**EC-PONNAM:** Transport and BC Welfare Minister Ponnam Prabhakar demanded that the Election Commission ensure complete transparency and issue clear explanations regarding Form-6 modifications, ECINet data security, and draft voter list deletions to protect citizens' voting rights. Desk 4

**NEET PG:** The National Board of Examinations in Medical Sciences declared the NEET PG-2026 results today on its official website. Conducted on August 30 for over 2.65 lakh candidates, individual scorecards and the answer key will be available for download starting October 1. NSD 4

**YADADRI BHUVANAGIRI:** District Employment Officer N. Padma announced that a job fair will be held in Yadadri Bhuvanagiri district headquarters on September 26 for unemployed youth aged 18 to 35. Candidates with qualification certificates, Aadhaar cards, and resumes should attend, or contact 7095612963 for details. PTC/YB 4

**ASIFABAD:** Following heavy rainfall in Asifabad district, officials opened the gates of the Komaram Bheem and Vattivagu projects to release floodwaters. With Jainoor recording the highest rainfall of 114 mm,

irrigation authorities advised residents in downstream areas to remain alert for increasing discharges. PTC/K.ASF 4

**SIRCILLA:** Rajanna Sircilla District Collector Garima Agrawal ordered hostel authorities to provide quality meals to students according to the prescribed menu during a surprise inspection at the Tribal Welfare Department Hostel. Checking attendance and facilities, she emphasized cleanliness and urged students to study diligently to achieve their goals. PTC/RS 5

**JANGAON:** Jangaon District Collector Sandeep Kumar Jha emphasized encouraging agricultural exports through Farmer Producer Organizations during an APEDA-organized awareness workshop. Highlighting export demands for Chitti Muthyalu and parboiled rice variants, he urged farmers and FPOs to utilize the Bharat Krishi Niryat Yojana scheme effectively. PTC/JGN 5



**SIPUR MLA:** Sirpur BJP MLA Palvai Harish Babu stated that the opposition BRS should not use students for political gain regarding road issues in the constituency. Responding to recent student protests, he affirmed that necessary government approvals for road construction were secured and works will begin shortly. PTC/K.ASF 4

**BHADRADRI**: In Bhadradri Kothagudem district, 360 double-bedroom houses were allocated to beneficiaries via a transparent lucky draw under Palvancha Municipality. Officials confirmed that 1,254 eligible candidates were selected from 4,611 applicants, incorporating social reservations and reserving 18 houses for persons with disabilities. PTC/B.KGM 5

**NIZAMABAD:**. Nizamabad Police Commissioner Sai Chaitanya announced the closure of liquor shops, bars, toddy shops, and clubs across the district for two days to maintain law and order during Ganesh Visarjan. The prohibition applies from 6:00 AM on September 25 to 6:00 AM on September 27. PTC/NZB 4

**SANGAREDDY :** Telangana State SC, ST Commission Chairman Bakki Venkatayya, along with five members, visited Sangareddy district to review land issues, SC/ST Atrocities cases, roster point implementation,

and backlog vacancies with officials. District Collector Prateek Jain and SP Paritosh Pankaj attended the meeting, after which the commission received public representations.PTC/SR 5

**TUMMALA:** Agriculture Minister Tummala Nageswara Rao criticized the Center's decision to slash import duties on crude palm oil from 16.5 to 11 percent instead of increasing it to 44 percent, warning that lower import tariffs would severely strain domestic farmers' prices and hamper Telangana's efforts to promote palm oil cultivation. Desk 4

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 24TH SEP, 2026**
**MSV:HR (Released at 16.57)**
**PAGE NO: 06**

**HEADLINES**

1. Former Khairatabad MLA Danam Nagender welcomed the Supreme Court's ruling on his disqualification, expressing his readiness for an inevitable by-election.
2. Union Minister Bandi Sanjay Kumar and Telangana BJP President N. Ramchander Rao slammed Congress and BRS leaders over defections following the Supreme Court verdict.
3. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and Tourism Minister Jupally Krishna Rao directed officials to frame an action plan positioning Telangana as a global tourism hub.
4. Health Minister Damodar Rajanarasimha reviewed fire safety standards and audit compliance across public and private hospitals in Telangana.
5. Hyderabad Metro Rail extended train services until 1:00 AM on September 25 to assist devotees during Ganesh Visarjan.

**ORDER**

DANAM NAGENDER – RAMCHANDER RAO – BANDI - DISQUALIFICATION - HARISH RAO - - EC PONNAM – TOURISM HUB - DAMODAR – IMMERSION – NEET PG

**BREAK**

PONNAM – CS – ESHWAR – TUMMALA - PEDDAPALLI – SEETHAKKA – NIRMAL – YADADRI – ASIFABAD – SIRCILLA- BHADRADRI - SIRPUR MLA - JANGAON - GMR – NIZAMABAD – SANGAREDDY - OTHER ITEMS IF ANY……